





2న నారాయణగూడ వైఎంసీఏ వద్ద సదర్

బీజేపీ ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు వినోద్‌యాదవ్



సీఎంకు ఆహ్వానపత్రం అందజేస్తున్న వినోద్‌యాదవ్

బర్కత్‌పుర, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్‌లోనే ప్రసిద్ధి చెందిన తెలంగాణ రాష్ట్ర యాదవ సదర్ సమ్మేళనం నవంబర్ 2న నారాయణగూడ వైఎంసీఏ వద్ద నిర్వహిస్తున్నట్లు బీజేపీ ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు సి.వినోద్‌యాదవ్ తెలిపారు. బుధవారం సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి సదర్ సమ్మేళనం ఆహ్వానపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. శనివారం రాత్రి 7 గంటలకు నారాయణగూడ వైఎంసీఏ వద్ద సదర్ వేడుకలు, దున్నపోతుల విన్యాసాలు, పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సదర్ సమ్మేళనంలో సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రులు జి.కిషన్‌రెడ్డి తదితరులు హాజరవుతారని ఆయన తెలిపారు.



మాట్లాడుతున్న మాజీ ఎంపీ ఆర్.కృష్ణయ్య

బీసీ రిజర్వేషన్ల కోసం కమిషన్ ఏర్పాటు చేయాలి

రాంనగర్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల శాతం నిర్ణయించడానికి హైకోర్టు ఆదేశం మేర కు ప్రత్యేక కమిషన్‌ను నియమించాలని మాజీ ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఇవ్వాల్సిన రిజర్వేషన్ల శాతంపై సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రత్యేక డెడికేటెడ్ కమిషన్‌ను నియమించాలని కోరారు. బీసీలకు జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు జరిగిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నాయకులు జి.మల్లేష్‌యాదవ్, నీల వెంకటేష్, నందగోపాల్, సుధాకర్, రామకృష్ణ, రాఘవేందర్, రవి పాల్గొన్నారు.

కూలిన మహాకాళి ఆలయ పైకప్పు

ముషీరాబాద్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్‌లో ప్రసిద్ధిగాంచిన మహాకాళి దేవాలయం పై కప్పు పెచ్చులు ఊడి కింద పడ్డాయి. ఆ సమసయంలో భక్తులు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. బుధవారం అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న సమయంలో ఆలయ ప్రాంగణంలోని స్లాబ్ పెచ్చులు ఊడిపోయాయి. ఈ విషయాన్ని చంద్రమౌళి దేవాదాయ శాఖ ఈవో మహేందర్‌కుమార్‌కు సూచించడంతో ఆలయానికి చేరుకొని ఘటన వివరాలను దేవాదాయ కమిషనర్‌కు వివరించారు.

ఆర్టీసీ సిబ్బంది ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

బర్కత్‌పుర: ఆర్టీసీ సిబ్బంది ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని ట్రాఫిక్ అడిషనల్ సీపీ విశ్వప్రసాద్ కోరారు. బుధవారం కాచిగూడ ఆర్టీసీ డిపోలో పోలీసు అమరవీరుల దినోత్సవం పురస్కరించుకుని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బెస్ట్ డ్రైవర్‌గా ఎంపికైన కరుణారెడ్డికి, బెస్ట్ కండక్టర్ సత్తయ్య, బెస్ట్ మెకానిక్ శాంసన్స్‌లకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు జరుగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రైవర్లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ సంపత్‌కుమార్, కాచిగూడ ట్రాఫిక్ సీఐ ఎ.శ్రీనివాస్, చిలకలగూడ ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్, ఆర్టీసీ ఆర్ఎం వరప్రసాద్, డిప్యూటీ ఆర్ఎంలు బాలు నాయక్, జగన్, కాచిగూడ డిపో మేనేజర్ టి.రఘు పాల్గొన్నారు.

నేటి యువతులు సత్యభామలు

కవాడిగూడ: నేటి యువతులు సత్యబామ వంటి లక్షణాలను కలిగి ఉండాలని వనితా భారత్ లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు జి కృష్ణవేణి పిలుపునిచ్చారు. నవ భారత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ముషీరాబాద్ ఎస్సీ బాలికల హాస్టల్‌లో బుధవారం దీపావళి పండగ సందర్భంగా వేడుకలు నిర్వహించారు.









బీజేపీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయాలి

బర్కత్‌పుర, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): బీజేపీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయాలని ఆ పార్టీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు పిలుపునిచ్చారు. బుధవారం బర్కత్‌పురలోని నగర కార్యాలయంలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీయాలన్నారు. మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ.. నగరంలో పార్టీ క్రియాశీలక సభ్యుల సంఖ్య బాగా పెరగాలని కోరారు. నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ముందుకు సాగుతూ పార్టీని బలోపేతం చేయాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, మాజీమంత్రి సి.కృష్ణాయాదవ్, మహంకాళి జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్‌గౌడ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

దళితులను విడదీసేందుకే వర్గీకరణ

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట యాక్షన్ కమిటీ నేతలు

నల్లకుంట, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): దళితులను విడదీసేందుకు రాజకీయ పార్టీలు వేస్తున్న ఎత్తుగడలో భాగమే ఎస్సీ వర్గీకరణ అంశమని, దీనిని తిప్పికొట్టేందుకు దళితులంతా ఏకమై రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట యాక్షన్ కమిటీ చైర్మన్‌లు మన్నె శ్రీధర్‌రావు, పి.బల్వంత్‌రావు, వైస్ చైర్మన్ తాలుకా రాజేష్‌లు పిలుపునిచ్చారు. హైదర్‌గూడలో వారు విలేకరులతో మాట్లాడుతూ.. మందకృష్ణమాదిగ మాలలపై విషం చిమ్ముతూ మాలలు మనువాదులు అంటూ వర్గీకరణకు అనుకూలంగా మోదీతో చేయి కలిపి దళితులను విడదీసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మందకృష్ణ మాదిగ భుజంపైన తుపాకీ పెట్టి మోదీ మాలలను కాల్చే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలను చైతన్యవంతులను చేయడం కోసం రాష్ట్రంలోని మాలమహానాడు సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్రలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్‌లోని మాలల 'బస్తీ బాట' నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.



వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలి

రాంనగర్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): ఉచిత వైద్య శిబిరాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వాకర్స్ ఇంటర్నేషనల్ క్లబ్ మాజీ అధ్యక్షుడు వి.నాగభూషణం సూచించారు. బుధవారం వీఎస్టీ పార్కులో ట్విన్ సిటీస్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు కందూరి కృష్ణ, మాత వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు వై.మురళీధరుడుల సంయుక్త ఆధ్వర్యంలో మెడికవర్ ఆస్పత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బీపీ, షుగర్ ఇతర వైద్య చికిత్సలు ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు సురేష్, ఆదిత్య, యోగా గురువు రామ్మోహన్‌రావు అధిక సంఖ్యలో పేదలు తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకోవాలి

రిటైర్డ్ వింగ్ కమాండర్ అనీష్ అంథోని



క్లబ్ ప్రారంభోత్సవంలో అనీష్ అంథోని, విద్యావేత్త భరణికుమార్

రాంనగర్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక నైపుణ్యాన్ని పెంచుకోవాలని రిటైర్డ్ వింగ్ కమాండర్ సూచించారు. జరాధార ఎడ్యుకేషనల్ టెక్నాలజీ ఆధ్వర్యంలో జెట్ ఇంజనీరింగ్ క్లబ్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఇంజనీరింగ్ విద్యలో కొత్త టెక్నాలజీ వచ్చిందని, దానిని ప్రతీవిద్యార్థి నేర్చుకుని ప్రతిభను చాటుకోవాలన్నారు. ప్రముఖ విద్యావేత్త భరణికుమార్ మాట్లాడుతూ జెట్ ఇంజనీరింగ్ క్లబ్ అందించే సేవలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జరాధార ఎడ్యుకేషనల్ టెక్నాలజీ సంస్థ డైరెక్టర్ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ కొత్త టెక్నాలజీపై పట్టు సాధించడానికి ఈ క్లబ్ దోహదపడుతుందన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన విద్యార్థులకు ప్రముఖ నిపుణులచే మార్గదర్శకాలు పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.





పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయండి

గోల్నాక, అక్టోబర్ 30 (ఆంధ్రజ్యోతి): అంబర్‌పేట నియోజకవర్గంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే కొత్తగా చేపట్టాల్సిన పనులను సైతం ప్రారంభించాలని జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ అధికారులకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సూచించారు. బుధవారం గోల్నాక తులసీనగర్ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో ఎమ్మెల్యే వెంకటేష్ ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి అంబర్‌పేట నియోజకవర్గం సమస్యలు, కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై, చేపట్టాల్సిన పనుల విషయంలో సమగ్రంగా సమీక్షించారు. ప్రస్తుతం కొనసాగుతున్న పనులను త్వరగా పూర్తిచేసి నూతనంగా చేపట్టాల్సిన పనులపై దృష్టిసారించాలని కోరారు. ఈఈ రమేష్‌బాబు, డీఈలు ప్రశాంతి, సంజయ్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పృథ్వీ పాల్గొన్నారు.



తులసీనగర్‌కాలనీలోని క్యాంపు కార్యాలయంలో జీహెచ్‌ఎంసీ సిబ్బందితో చర్చిస్తున్న ఎమ్మెల్యే కాలేరు

సమోసా పార్క్ అభివృద్ధి పనులను పూర్తి చేయండి

గోల్నాక డివిజన్ తులసీనగర్‌కాలనీ లోని సమోసా పార్క్‌ను బుధవారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అధికారులతో కలిసి సందర్శించారు. పార్క్‌లో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి సమీక్షించారు. లక్షల వ్యయంతో పార్కును తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. పార్కులో జరుగుతున్న అభివద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుని పనిచేయాలి ఎమ్మెల్యే సూచించడం జరిగింది.



జోరుగా బాణసంచా విక్రయాలు

ముషీరాబాద్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): దీపావళి పండగను పురస్కరించుకొని ముషీరాబాద్ చౌరస్తా సమీపంలో ఒకేచోట పెద్దఎత్తున బాణసంచా షాపులు వెలిశాయి. చుట్టుపక్క ప్రజలు, వాహనాలపై వెళ్లేవారు బాణసంచా దుకాణాల వద్ద పెద్దఎత్తున కొనుగోలు చేయడంతో సందడి వాతావరణం నెలకొంది. వెరైటీ పటాకులతో పాటు చిన్నపిల్లలు కాల్చే టపాకులు, ఫ్యాన్సీ బాణసంచా తదితర పెద్దఎత్తున కొనుగోలు చేశారు. కొన్ని దుకాణాలలో కిలో చొప్పున టపాకులను విక్రయిస్తున్నారు.



బాణసంచా కొనుగోలు చేస్తున్న ప్రజలు

డీఏను ఒకేసారి చెల్లించాలి



సమావేశంలో మాట్లాడుతున్న దామోదర్‌రెడ్డి

రాంనగర్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డీఏను రిటైర్డ్ ఉద్యోగులకు విడతల వారీగా కాకుండా ఒకేసారి చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ ఆస్పత్రులలో ఈహెచ్‌ఎస్ పథకాన్ని రిటైర్డ్ ఉద్యోగులకు వర్తింప చేసి నగదు రహిత వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న వెల్‌నెస్ సెంటర్లు నామమాత్రంగా నడుస్తున్నాయని, వాటి వల్ల ఎలాంటి ప్రయోజనమూ లేదన్నారు. పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలని, లేనిపక్షంలో ప్రత్యక్ష పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ప్రభాకర్, సీతారామయ్య, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.







ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు అందజేస్తున్న కార్పొరేటర్ రచనశ్రీ

వృద్ధులకు ఆయుష్మాన్ భారత్ ఉపయోగం

కవాడిగూడ, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): 70 సంవత్సరాలు దాటిన వృద్ధులకు ఆయుష్మాన్ భారత్ హెల్త్‌కార్డులు ఎంతో ఉపయోగకరం అని కవాడిగూడ కార్పొరేటర్ జి రచనశ్రీ పేర్కొన్నారు. ఈ పథకాన్ని ప్రధాని మోదీ డిల్లీలో వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం డివిజన్ పరిధిలోని డీబీఆర్ మిల్స్ హెల్త్ సెంటర్ డాక్టర్ అవంతి, డాక్టర్ విజయలక్ష్మిలతో పాటు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భగా కార్పొరేటర్ రచనశ్రీ మాట్లాడుతూ, మలివయసులో ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవడం ఎంతో అవసరం అన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు జి వెంకటేష్, కె పరిమల్‌కుమార్, బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఆరుముల్ల ప్రభాకర్ ప్రభాకర్ గంగపుత్ర, నాయకులు బొల్ల రమేష్, బాబు, సలంద్రి దిలిప్‌యాదవ్, గంటా శ్రీనివాస్‌యాదవ్‌తో పాటు స్టాఫ్ నర్సులు, ఆశావర్కుర్లు తదితరులు పాల్గొన్నారు.

నత్తనడకన పనులు.. కార్పొరేటర్ ఆగ్రహం

చిక్కడపల్లి, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): నత్తనడకన సాగుతున్న నాలా పైప్‌లైన్ పనులపై గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్‌కుమార్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. ఆర్టీసీక్రాస్‌రోడ్‌లోని లక్ష్మీగణపతి దేవాలయం నుంచి ఎస్ఆర్‌టీ క్వార్టర్స్ ప్రధాన రహదారిపై మొదలైన నూతన కచ్చానాలాపైప్‌లైన్ పనులు నత్తనడకన సాగుతున్నాయని, దీని ద్వారా స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని ఫిర్యాదులురావడంతో బుధవారం కార్పొరేటర్ పావనివినయ్‌కుమార్ జీహెచ్‌ఎంసీ ఏఈ, అబ్దుల్ సలామ్, వాటర్ వర్క్స్ డీజీఎం కార్తీక్‌రెడ్డి, మేనేజర్ కృష్ణమోహన్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు మహేష్, మల్లేష్, సిబ్బంది, బీజేపీ నేతలతో కలిసి స్థానికంగా పర్యటించి సమస్య పరిశీలించారు. పైప్‌లైన్ నిర్మాణ పనుల్లో భాగంగా స్థానికుల ఇళ్లకు తాగునీటి సరఫరా నిలిచిపోవడంపై కార్పొరేటర్ స్పందించారు. వెంటనే తాగునీటి లైన్‌లను క్రమబద్ధీకరించి తాగునీటి సరఫరా కొనసాగేలా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంటు జాయింట్ కన్వీనర్ వినయ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు రత్నసాయిచంద్, శ్రీకాంత్, నర్సింగ్‌రావు, సత్తిరెడ్డి, బీఎంఎస్ శంకర్, వై. సంజీవ్‌రెడ్డి, సాయికుమార్, జ్ఞానేశ్వర్, ఆనంద్‌రావు తదితరులుపాల్గొన్నారు.







రెడ్‌బిల్డింగ్ చౌరస్తాలో ముగ్గులు వేస్తున్న జీహెచ్‌ఎంసీ సిబ్బంది

బాగ్ అంబర్‌పేటలో స్వచ్ఛ దీపావళి

నల్లకుంట, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని రెడ్‌బిల్డింగ్ చౌరస్తా వద్ద జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో స్వచ్ఛ దీపావళి.. శుభ దివాళి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. జీహెచ్‌ఎంసీ పారిశుధ్య సిబ్బందిచే ఆయా పరిసర ప్రాంతాల్లో చెత్త,చెదారం తరలించి శుభ్రం చేసి ముగ్గులు వేశారు. కార్యక్రమాన్ని కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి, జీహెచ్‌ఎంసీ ఏఎంహెచ్‌వో డాక్టర్ హేమలత పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సానిటేషన్ సూపర్‌వైజర్ మహమ్మద్ ఆదిల్, ఆంజనేయులు, హరినాథ్‌గౌడ్, నరసింహ, కాశారెడ్డి, మేకల శ్రీనివాస్, ది, బీఆర్ఎస్ నాయకుడు మిరియాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డుభద్రతపై అవగాహన పెంచుకోవాలి

చిక్కడపల్లి, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): రోడ్డు భద్రతపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ ఎస్.వెంకటేశ్వర్లు అన్నారు. నగర సీపీ సీవీ ఆనంద్, ట్రాఫిక్ అదనపు సీపీ విశ్వప్రసాద్ ఆదేశాల మేరకు బుధవారం ఆర్టీసీక్రాస్‌రోడ్‌లోని అరోరా పీజీ కళాశాల విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు, నివారణ అనే అంశంపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ద్వారా అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఏసీపీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యువత ట్రిపుల్ రైడింగ్ చేస్తూ ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఈ సంవత్సరం 1700 మంది లైసెన్స్ లేనివారికి 100 మంది ట్రిపుల్ రైడింగ్ చేసినవారికి టీటీఐ బేగంపేట్‌లో కౌన్సెలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ అనేది అందరి ఒక్కరి బాధ్యత అన్నారు. ఎక్కువగా యువత ఓవర్‌స్పీడ్, రాంగ్‌రూట్, సిగ్నల్ జంపింగ్ సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుహాసిని, చిక్కడపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వీరేశం, కష్యాగుప్తా, సాదిక్, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కలిగిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

